వీరనారి చాకలి ఐలమ్మ

ఐలమ్మ విగ్రహానికి
నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జమంతి వేడుకల్లో ఆమె చిత్రపటానికి మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డితో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

● హిమాయత్‌నగర్: హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసింహ, గోవింద్, శ్రీరాములు, సందీప్, సురేందర్, శివ, సుజాత పాల్గొన్నారు.

● వెంగళరావునగర్ : చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కృష్ణకాంత్ పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ దేదీప్య విజయ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజు రజక, బాలరాజు, చిన్న మొగలయ్య, శ్రీను, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

● జూబ్లీహిల్స్: ప్రజల తెగువను ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ తెలిపారు. గురువారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● వ్యవసాయ యూనివర్సిటీ: ప్రొ.జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన్‌లో రిజిస్ట్రార్ డా.రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఆమె పోరాట పటిమను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఐలమ్మకు నివాళులర్పించారు.

కొండా లక్ష్మణ్ రాష్ట్ర ఉద్యానకళాశాల ఆడిటోరియంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అసోసియేట్ డీన్ డా.ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిబ్బంది పాల్గొన్నారు.

● మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ శివాజీ చౌక్ వద్ద లక్ష్మీగూడ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. చాకలి కార్యక్రమంలో లక్ష్మీగూడ రజక సంఘం మాజీ అధ్యక్షుడు కృష్ణ, మాజీ ఉపాధ్యక్షుడు జంగయ్య, మాజీ సెక్రటరీ బాలయ్య, ఉపాధ్యక్షుడు మహేశ్, కార్యదర్శి వేణు, పాలకవర్గం సభ్యులు మల్లేశ్, రమేశ్, సురేశ్, విష్ణు, నాని పాల్గొన్నారు.

● శంషాబాద్ రూరల్: చాకలి ఐలమ్మను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గురువారం శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి దోభీఘాట్ వద్ద కౌన్సిలర్ ఆయిల్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండిగోపాల్, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్, మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, మంచర్ల మోహన్‌రావు, నాయకులు దిద్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర, పాలమాకుల, సుల్తాన్‌పల్లిలో చాకలి ఐలమ్మ జయంతి ని నిర్వహించారు. మండలంలోని పెద్దతూప్ర గ్రామంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● మైలార్‌దేవ్‌పల్లి: నిజాం నిరంకుశ వ్యతిరేక పాలనకు సాగిన పోరాటంలో చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు.

ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి మహమూద్ అలీ, మన్నె గోవర్ధన్ రెడ్డి



శంషాబాద్ పట్టణంలోచాకలి ఐలమ్మ విగ్రహానికి
నివాళులర్పిస్తున్న కార్తీక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన్‌లో
ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డా.రఘురామిరెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి శివాజీ చౌక్ వద్ద ఐలమ్మ
జయంతి కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీగూడ రజక సంఘం నేతలు

చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో
పాల్గొన్న ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, వీర్లపల్లి శంకర్,

ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి
నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్

ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి
నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్

హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో ఐలమ్మ
చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

నాణ్యతా ప్రమాణాలకు కేంద్ర బిందువు భారత్

కలెక్టర్ అనుదీప్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : నాణ్యతా ప్రమాణాలు అనగానే జపాన్ దేశం గుర్తుకు వస్తుందని, రాబోవు రోజుల్లో భారత్ దానికి కేంద్రబిందువుగా నిలుస్తుందని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రపంచ ప్రమాణాల దినోత్సవంలో భాగంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని కత్రియా హోటల్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం నాసిరకం వస్తువులను తయారు చేస్తే యావత్ మానవాళిపై దాని ప్రభావం పడుతుందన్నారు. హైదరాబాద్ మహానగరంలో మెట్రో, ఇతర అభివృద్ధి పనులు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచి పిల్లలో భారతీయ ప్రమాణాలు, నాణ్యమైన అవగాహన కల్పించేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్, సుజాత, తన్నీరు రాకేశ్, అభిసాయి, వనజా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

సదస్సులో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

హిమాయత్‌నగర్,సెప్టెంబర్26: రుతుక్రమం సమయంలో మహిళలు,యువతులు, బాలికలకు ఎదురయ్యే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నారాయణగూడలోని బాబూజగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, మహిళా సాధికారత విభాగం అధిపతి డాక్టర్ దీపిక సూచించారు.గురువారం కాలేజీలో ఆవరణంలో నెలసరి సంబంధిత సమస్యలు, డిస్పోజబుల్ శానిటరీ ప్యాడ్‌ల వల్ల ప్రభావం,ఆరోగ్యం అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరంలో జీవక్రియలు మెరుగ్గా జరుగకపోతే మహిళలు,యువతులు దైనందిన జీవితంలో పలు రకాలుగా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని అందుకు ఆహారంలో జాగ్రత్తలు పాటిస్తే ఈ సమస్యను అరికట్టొచ్చని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ రామలక్ష్మి,డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు అరుణ, సూర్యకుమారి,అరుణకుమారి,స్వాతి, శృతి పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్‌వాసులకు డబుల్ బెడ్రూంలు ఇవ్వాలి

కమిషనర్ ఆమ్రపాలిని కలిసి సమస్యలను
వివరిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్

జూబ్లీహిల్స్,సెప్టెంబర్ 26: పేద ప్రజలు నివాసముంటున్న రోడ్డు నంబర్ 46 లోని అంబేద్కర్ నగర్ వాసులకు డబుల్ బెడ్రూం గృహాలు నిర్మించి ఇవ్వాలని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ కోరారు. గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి పేదలు ఎదుర్కొంటున్న ఇండ్ల సమస్యలను వివరించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో 30 ఏండ్లుగా నీళ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. 2009 లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు కోర్టు కేసుల నేపథ్యంలో నిలిచిపోయాయని అన్నారు.

కరాటే పోటీల్లో సత్తా చాటిన శ్రీనిధి

వెంగళరావునగర్, సెప్టెంబర్ 26 : ఎల్బీ స్టేడియంలో జరిగిన హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(హెచ్‌డీఎస్‌జీఎఫ్) ఇంటర్ స్కూల్ కరాటే కాంపిటీషన్ 2024-25 అండర్ 17 విభాగం పోటీల్లో మధురానగర్ శ్రీనిధి విశ్వభారతి హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రియ ప్రతిభను కనబరచి కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ప్రియకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్, ప్రిన్సిపాల్ గీత, వైస్ ప్రిన్సిపాల్స్ విమల, రాజేశ్వరి, టీచర్స్ రావత్, సీమ, శ్రీనివాస్, రవి, రాజు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు
ఏఐ వైద్య విధానం

ఖైరతాబాద్: గ్రామీణ ప్రాంతాల్లో వెరికోస్ వెయిన్ చికిత్సను అందించేందుకు ఏఐ సహాయ లెజర్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. గో హాస్పిటల్స్ ఏర్పాటు చేసిన ఈమొబైల్ డయాగ్నస్టిక్ బస్సును గురువారం జూబ్లీహిల్స్‌లోని ఆస్పత్రి వద్ద ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కాంగ్రెస్ నాయకుడు జానారెడ్డి, వాస్కులర్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ఎండో వాస్కులర్ సర్జరీ చీఫ్ డాక్టర్ సంపత్‌తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభించారు.

ఓటు వేసిన పాపానికి మా ఇండ్లు కూలుస్తావా..!

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 26: చెరువులు, కుంటలను ఆక్రమించి విల్లాలు, పెద్ద పెద్ద భవనాలు, ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్న సంపన్న వర్గాల ఇల్లు కూల్చివేయండి... తరువాత మా పేద వారి వద్దకు రండి... సీఎం రేవంత్‌రెడ్డి తమ్ముడు తిరుపతిరెడ్డి ఇల్లు బుల్డోజర్లతో నేలమట్టం చేయలేదు కదా... మేము మీకు ఓటు వేస్తే గెలిచిన ముఖ్యమంత్రివి ఓటు వేసిన పాపానికి మా ఇళ్లు కూలుస్తావా... మీలాంటి రాజకీయ నాయకులు వస్తారు... పోతారు మేమంతా ప్రాణం పోయేదాకా ఇక్కడే ఉండే వాళ్లం... పైసా పైసా కూడపెట్టుకొని పండుగలు వచ్చినా పబ్బాలు వచ్చినా కడుపు కాల్చుకొని దాచుకున్న డబ్బులతో కట్టుకున్న ఇండ్లు మావి అని రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ భరత్‌నగర్ వాసులు తమ ఆవేదనను వెల్లుబుచ్చుకుంటున్నారు. గురువారం రెవెన్యూ యంత్రాంగం రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి నేతృత్వంలో అత్తాపూర్ మూసీ పరీవాహక ప్రాంతమైన భరత్‌నగర్‌లో హైడ్రా సూచనల మేరకు ఇండ్లు కోల్పోయే వాటిని గుర్తించి మార్కింగ్ చేశారు. భరత్‌నగర్ కాలనీ వాసులకు ఎలాంటి ప్రమాదం లేదని ప్లాట్లను కొనుగోలు చేసి కట్టుకున్నవే కానీ కబ్జా చేయలేదని మహిళలు బోరున విలపించారు. తమ కుటుంబ సభ్యులమంతా తమ ఇంటిలోనే ఉంటామని ఎక్కడికి వెళ్లమని మా ఇంట్లోనే సమాధులుగా అవుతామని వెల్లడిస్తున్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : విద్యార్థి దశ నుంచే పిల్లలు క్రమ శిక్షణ అలవర్చుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లోని ముఖకంజా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన విద్యార్థుల ఓరియేంటెషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ముఖకంజా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఆధునిక హంగులు కలిగిన రేసింగ్ కారును మంత్రి ప్రారంభించారు.

ఖైరతాబాద్‌లో ఆన్‌లైన్ హుక్కా దందా

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : ఖైరతాబాద్‌లో గుట్టు చప్పుడు కాకుండా ఆన్‌లైన్‌లో హుక్కా దందా నిర్వహిస్తున్న వ్యక్తిని సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...ఖైరతాబాద్‌లోని మారుతినగర్‌కు చెందిన నాగరాజు అలియాస్ రాజా కింగ్ స్థానికంగా నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్‌లో ఆన్‌లైన్ ఆర్డర్ మేరకు హుక్కాతో పాటు పలు నిషేధిత ఫ్లేవర్స్ అందజేస్తున్నాడు. పోలీసులు అతడి ఇంటిపై దాడి చేయగా, హుక్కా పాట్స్, ఫ్లేవర్లు లభించాయి. కేసు నమోదు చేశారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

ఎంపీడీవోకు ఫిర్యాదు
చేస్తున్న చౌదర్‌గూడ గ్రామస్తులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : ఓటరు లిస్టులో పేర్లు ఇష్టానుసారంగా మార్చుతున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండలంలోని చౌదర్‌గూడ గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు లిస్టులో ఓటర్‌కు సంబంధంలేకుండా స్థానిక సంస్థలలో పోటీ చేయనున్న కొందరు నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై ఇష్టానుసారంగా ఒకే వార్డులోకి వారికి అనుకులంగా ఉన్న వారిపేర్లు చేర్చుకుంటున్నారని వివరించారు. ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన వారిలో వినోద్,అనిల్,సిద్ధు, ప్రకాశ్, పవన్,శివ, వినయ్ తదితరులు ఉన్నారు.

పాడుపు సంఘాల మహిళలకు ఫుడ్ ఔట్‌లెట్లు

మాట్లాడుతున్న డీసీ జాకియా సుల్తానా

జూబ్లీహిల్స్,సెప్టెంబర్26: పాడుపు సంఘాల మహిళలకు ఫుడ్ ఔట్‌లెట్‌లతో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా అధికారులకు సూచించారు. గురువారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో పాడుపు సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా యూసుఫ్‌గూడ సర్కిల్‌లో మహిళలకు ఫుడ్ ఔట్‌లెట్లపై ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూసీడీ డీపీవో వెంకటకిషన్ రావు, సీఓలు, ఎస్ఎల్ఎఫ్‌లు పాల్గొన్నారు.

సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలి

హిమాయత్‌నగర్,సెప్టెంబర్26: జాతీయ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనసేన అధినేత,ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గురువారం హిమాయత్‌నగర్,లిబర్టీలోని టీటీడీ ఆవరణంలో మౌన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడుతూ దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం సనాతన ధర్మమని అన్నారు.సనాతన ధర్మం మతం కాదని,అది జీవన విధానమని తెలిపారు.కోట్లమంది పూజించే వేంక టేశ్వర స్వామి ఆలయంలో లడ్డూల కల్తీ జరిగిందనే విషయం ప్రతి ఒక్క భక్తుడిని బాధిస్తోందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు.

కాలేయ మార్పిడి రోగులకు 'ఎరాస్' ఉపయుక్తం



వివరాలు వెల్లడిస్తున్న
డాక్టర్ టామ్ చెరియన్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : కాలేయ మార్పిడి శస్త్రచికిత్స జరిగిన రోగులకు ఎన్‌హాన్స్‌డ్ రికవరీ ఆఫ్ సర్జరీ (ఎరాస్) ప్రక్రియ ఉపయుక్తంగా ఉంటుందని ప్రముఖ కాలేయ మార్పిడి సర్జన్ డాక్టర్ టామ్ చెరియన్ తెలిపారు. బంజారాహిల్స్‌లోని సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఎరాస్ ప్రక్రియలో కాలేయ మార్పిడి అవసరమున్న రోగికి శస్త్రచికిత్స ముందుగానే శరీరంలోని ఇతర రోగాలు, రుగ్మతలు, సమస్యలకు చికి త్స అందించి, అవి నయమైన తర్వా తే కాలేయ మార్పిడి చేస్తామన్నారు.

వెంకటేశంకు స్వాగతం

హిమాయత్‌నగర్: బెంగుళూరులో జరిగిన ఎన్ఎఫ్ఐఆర్‌టీడబ్ల్యూ 18వ మహాసభల్లో జాతీయ ఉపాధ్యక్షుడిగా వెంకటేశం ఎన్నికై నగరానికి విచ్చేసిన సందర్భం గా గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్‌ఖాన్ నేతృత్వంలో నేతలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కారం చేశారు. ఆయనతో పాటు మహాసభలకు హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బోస్,యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్యలను సైతం సన్మానించారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్రాన్,ఉపాధ్యక్షుడు బి.రాజు,సహాయ కార్యదర్శులు తిరుమలేశ్,వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెలుగులోకి తెస్తాం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటికి పరిష్కార మార్గం చూపేందుకు సిటిజన్ ఫోరం తెలంగాణ పనిచేస్తుందని ఆ సంస్థ కోఆర్డినేటర్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వీకే సింగ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రిటైర్డ్ ఐఆర్ఎస్, ఐపీఎస్, అధికారులు బీవీ గోపీనాథ్, కేవీ నర్సింహాచార్య, ఆర్‌పీసింగ్‌తో కలిసి మాట్లాడారు. సామన్యులు కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోవడం లేదని, వారి గోడును పట్టించుకునే వారే లేరన్నారు.

విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం



విద్యార్థులతో కార్పొరేటర్ విజయారెడ్డి, డిప్యూటీ డీఈఓ శామ్యూల్ రాజ్

జూబ్లీహిల్స్/ఎర్రగడ్డ,సెప్టెంబర్26: హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల క్రీడా సంరంభం అట్టహాసంగా ఆరంభమైంది. హెచ్‌డీఎస్‌జీఎఫ్ 68 వ జోనల్ లెవల్ టోర్నీ కమ్ సెలక్షన్ మీట్‌లో భాగంగా గురువారం ఎర్రగడ్డలోని డాన్‌బాస్కో పాఠశాల మైదానంలో కార్పొరేటర్లు, విద్యాశాఖ అధికారులు క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ క్రీడా సంవత్సరంలో ఖైరతాబాద్ జోనల్ స్థాయి అంతర్ పాఠశాలల క్రీడలలో భాగంగా కబడ్డీ, ఖోఖో పోటీలు ఈనెల 28 వరకు జరుగనున్నాయి. పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి మాట్లాడుతూ.. బాల్యదశ నుంచే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ శామ్యూల్ రాజ్, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ విశ్వేశ్వర రావు, డిప్యూటీ ఐఓఎస్‌లు పరమేశ్వరమ్మ, శ్రావణ్ కుమార్, జోన్ పరిధిలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశారాం బాపు ట్రస్ట్ సభ్యులతో ప్రాణగండం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : ఆశారాం బాపు ట్రస్ సభ్యులతో తనకు ప్రాణగండం ఉందని హియాయత్‌నగర్‌కు చెందిన బాధితుడు కున్వర్ నరేశ్ సింగ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హిమాయత్‌నగర్‌లో తమకు 1326 చదరపు గజాల స్థలం ఉందని, తన తండ్రి వారసత్వం ద్వారా అది తమ ఆధీనంలోకి వచ్చిందన్నారు. 20 ఏండ్ల క్రితం తన తండ్రి, కుటుంబ సభ్యులు ఆధ్యాత్మిక వేత్తగా పిలిచే ఆశారాం బాపు ప్రవచనాలతో ఆయన అనుసరించే వారని, ఆ సమయంలో ట్రస్ట్ వారు తమ స్థలంలో కొంత భాగం తమకు ఇవ్వాలని కోరారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ట్రస్ట్‌తో సంబంధాలు ఉన్న బెకన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, లోటస్ గృహ ప్రైవేట్ లిమిటెడ్‌లతో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకున్నామన్నారు. జీ+4 నిర్మాణం పూర్తయిన తర్వాత 40వేల ఎస్ఎఫ్‌టీలో 9వేల ఎస్ఎఫ్‌టీలను సదరు డెవలపర్స్ తమ ఆధీనంలోకి తీసుకుందన్నారు. ఆసారాం పేరిట ఒక్క డాక్యుమెంట్ లేకున్నా తమకు వాటా ఉందని ట్రస్ట్ వారు ప్రకటించారన్నారు. దీంతో 2014లో కోర్టును ఆశ్రయించానని, దీంతో తమకు అనుకూలంగా హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్, సిటీ సివిల్ కోర్టు స్టేటస్ కో ఇచ్చిందన్నారు. అయినప్పటికీ కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే సదరు డెవలపర్స్ సంస్థ ప్రైవేట్ వ్యక్తులకు ఆక్రమించుకున్న దానిని ఇతరులకు విక్రయించారన్నారు. దీంతో గతేడాది మరో సారి వారిపై సీసీఎస్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారన్నారు. అప్పటి నుంచి ట్రస్ట్ సభ్యులతో పాటు సదరు డెవలపర్స్ అయిన ప్రశాంత్ రెడ్డి, కట్టా లక్ష్మికాంత్‌కు సంబంధించిన వారు తనతో పాటు కుటుంబ సభ్యులపై బెదిరింపులు పాల్పడ్డారన్నారు.

అస్సాం సీఎంను కలిసిన కార్పొరేటర్లు

కార్పొరేటర్ల బృందానికి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, మన్నె కవితా రెడ్డి అస్సాం సీఎం హిమంత బిస్వ శర్మను కలిసి అభినందనలు అందుకున్నారు.

జూబ్లీహిల్స్,సెప్టెంబర్26: హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా నిలిపేందుకు గ్రేటర్ బృందం అస్సాంలో స్టడీ టూర్ చేపట్టింది. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్పొరేటర్ల బృందం వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. నగరాన్ని క్లీన్ సిటీ.. సేఫ్ సిటీగా నిలిపేందుకు పారిశుధ్యంతో పాటు పలు రంగాలపై ఆయా రాష్ట్రాలలో అధ్యయనం చేస్తున్నారు. ఈ పర్యటనలో అస్సాం సీఎం హిమంత బిస్వ శర్మ ఆధ్వర్యంలో పలువురు ఐఏఎస్ అధికారులు ఆ రాష్ట్రంలో అమలుచేస్తున్న వివిధ సంస్కరణలను

కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి



వైద్యశిబిరాన్ని ప్రారంభించిన
నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ

మణికొండ, సెప్టెంబర్ 26: ప్రస్తుత యాంత్రిక జీవనంలో కార్మికులు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ వహిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రావణ్, మున్సిపల్ శానిటేషన్ జవాన్ మహిపాల్, రవి, స్వీపర్లు, కామాటీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై నిరసన

జూబ్లీహిల్స్,సెప్టెంబర్26: సనాతన ధర్మంపై ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై బీజేవైఎం నిరసన వ్యక్తం చే